# దెయ్యాలమేడ

ఓగిరాల కృష్ణ

అప్పటికి సరిగా మధ్యాహ్నం రెండుగంటలయింది నేను సరిచేసుకున్న కాలేజీ టైంప్రకారం. డ్రస్ వేసుకొని, కాఫీ పుచ్చుకుని హోటల్ 'బృందావన్' దాటేసరికి సరిగ్గా రెండే గంటలయింది రేడియో టైము. అక్కడనుంచి ఒక అరఫర్లాంగు నడిచి, బ్రాడీపేటలోకి ప్రవేశించేసరికి టాంగ్ టాంగ్ అని రెండుగంటలు కొట్టేరు తాలూకా ఆఫీసువాళ్ళు. ఈ టైముల తారతమ్యంగురించిన ఏవిధమైన తర్జన భర్జన చేయదలుచుకోక షుమారు టైమ్ రెండూ ఆ ప్రాంతాల ఉన్నదని నిశ్చయించుకుని బయల్దేరేను ముందు రెండోలైనంతా గాలించేందుకు.

వెతుకుతున్నాను జాగ్రత్తగా, అద్దెకు ఒక చక్కని గది ఏమైనా దొరుకుతుందేమోనని.

బ్రాడీపేట కాలేజీకి చాలదగ్గర. తోటి లెక్చరర్లుకూడా చాల మంది ఈ పేటలోనే ఉన్నారు. కనుక ఇక్కడే పడిఉంటే మంచిదనిపించింది.

ప్రతివీధి జాగ్రత్తగా పరిశీలిస్తున్నాను. ఎండలో తిరగడమాయె లైనుకి పది సోడాల చొప్పున ఖర్చవుతున్నాయిగాని ఏ గేటుమీదా 'టులెట్' అనిగాని 'అద్దెకు భాగం తయార్' అనిగాని కనపడలేదు. అబ్బబ్బ! విసుకుపుడుతోంది—ఖాళీలు లేవు లేవన్నమాటే. చాలాభాగం కాలేజీ కుర్రాళ్ళు, మేష్టర్లే ఆక్రమించి ఉంటారు.

చివరికి పేటంతా గాలించగా, దానంతటికీ రెండంటే రెండే కనపడ్డాయి, ఖాళీ పోర్షన్లు.

మొదటిదాని యింట్లావిడ షైలాక్ కంటే క్రూరాత్మురాలలే ఉంది. "ఒకనెల జీతం ఇప్పుడే 'ఎడ్వాన్సు'గా ఇచ్చేయి బాబూ! తరువాత ప్రతినెలా జీతం ముందుగానే ఇచ్చెయ్యాలి ప్రతిఒకటవ తారీకునా" అంది.

"ఓరి బాబోయ్! ఉద్యోగంచేసి ఇంకా ఒకనెల జీతంకూడా తీసుకోలేదు. అసలేమో బాగా 'ఉన్న'వాణ్ణికాదాయె, పోనీ అలాగే చేదామనుకుంటే" అని మనసులో అనుకుని "సరేలెండి!" అని చెప్పి బయటకవచ్చేను. మళ్ళా ఆ యింటికి పోలేదు.

ఇక రెండో ఇల్లు. నేనే ఇంకా కుదటబడలేదు, ఈ ఊరి నీళ్ళూ, అవి ఎలా ఉంటాయో తెలియదు. అప్పుడే మా ఆవిడని కూడా తీసుకురమ్మంటుంది, ఆ యింటావిడ. నా కొక్కడికైతే ఇవ్వదుట. 'ఒకనెల అయిన తరువాత తీసుకొస్తానండి' అన్నాను. ఆ యింటావిడకి అసలు నాకు పెళ్ళే కాలేదేమోనన్న అనుమానం పట్టుకుందేమో, "అలాగయితే ఇంకెక్కడన్నా చూసుకోండి" అనేసింది.

ఒంటరిగాళ్ళకి తావులేదన్న విషయంలో అంతరార్థం పసిగట్టి. 'అబ్బే! నేను చాలా మంచివాణ్ణండి, అల్లరీ, అగం చెయ్యను' అని మా ప్రిన్సిపాలిచ్చిన కాండక్టు సర్టిఫికేట్ చూపిద్దామనుకొని, యింటి అద్దె ముప్పై రూపాయలు చెప్పిందిగా, యిది మనవల్ల కాదులే అని మానేశాను.

వచ్చిన రెండూ యిలా అయ్యాయి. ఇక గదులు దొరకవేమో ఖర్మ. ఎలా యీ పరిస్థితి? ఉన్న సర్వస్వం అమ్మేసి చదువుకుని ఎలాగోలాగు యీనాడు ఒక కాలేజీ లెక్చరర్ ఉద్యోగం సంపాదించిన నేను యింకా మొటమొదటి నెల జీతంకూడా తీసుకోకుండా రోజుకు మూడురూపాయలు ఆ 'బృందావన్ హోటల్లో' అపర (ఉడ్లాండ్స్) బసచేసినందుకు అదే యిచ్చుకోవాలంటే ఎంతకష్టమో చెప్పండి. కష్టమయినా సరే ఒక నీళ్ళగదిలాంటిదయినాసరే తీసుకుని ఉంటాగాని యీ "బోర్డింగ్ అండ్ లాడ్జింగ్" అన్న బోర్డుక్రిందఉన్న గదికిమూడు రూపాయలురోజుకు యివ్వదలచుకోలేదు.

సరే చేద్దాం మానవ ప్రయత్నం అనుకుని ముందుకు సాగేను. తరువాత ఏడెనిమిది అడ్డరోడ్లదాకా ఉన్న యిళ్ళగురించి కనుక్కున్న సమాచారం ఏమిటంటే ఖాళీలు లేవు అనేది.

అలాగే వెతుకుతూ వెతుకుతూ బ్రాడీపేట ఒకటవలైను చివరిదాకా వెళ్ళేను. అక్కడొక పెద్ద పాడుపడ్డ మేడ వుంది. రోడ్డుకు దూరంగా ఇళ్ళవి పుకితోసుకుపోయి ఉన్నది ఆ మేడ. ఆ మేడ చూడగానే నాకు కొద్దిపాటి ఆశ్చర్యం వేసింది. దానికి కొండన్ని కారణాలున్నాయి. ఇలాంటి మేడలు నేనెప్పుడో ఎక్స్కర్షన్‌కి వెళ్ళినపుడు ఏ రాజా గారి కోటలోనో చూసినట్లుగుర్తు. ఈ మేడ కట్టడంలో కొంత శిల్పం ఉపయోగించబడింది. బాగా పాచిపట్టి ఉండి ఆ మేడ యిప్పుడున్న స్థితి చూస్తే అది ఈస్టిండియా కంపెనీవారు మన దేశానికి రాకదాని పూర్వమే నిర్మించినట్లు నాకు పొడగట్టింది.

మేడ నాలుగువైపులా ఉన్న పెద్దపెద్ద వేపచెట్లూ, రావిచెట్లూ చల్లగాలితో ఆ మేడను ముంచెత్తుతున్నాయి. నిత్యమూ చల్లని నీడలో స్నానం చేస్తోంది ఆసౌధము. దాని చుట్టూ నేల కనబడకుండా దట్టంగా పడి ఉన్నాయి ఎండుటాకులు.

ఎవరైనా పెంచుతున్నారేమో తెలియదు తెల్లనివికొన్ని, నల్లనివికొన్ని పావురాలు పై అంతస్తుమీదున్న కిటికీలమీద వాలుతూ ఆడుకుంటున్నాయి.

అన్నిటికంటే వింతైన విషయం ఏమిటంటే పై ఎత్తున్న రెండు కిటికీలకీ, మేడమీద దూలానికి సిమెంటుగోతాలంతంత తేనెపట్లు పట్టిఉన్నాయి. వాటినిచూసి నానోరూరింది (ఈగల్ని చూసికాదు) ఆహా! ఎలాగైనా ఇక్కడ ఒకగది అద్దెకు తీసుకుని ఒక్క సోలెడు తేనె రాబట్టుకోగలిగితిమా ఎంతైనా కండపుష్టి - చేసుకోవచ్చు ననిపించింది.

ఎందుకో చెప్పలేనుగాని ఆ మేడ చూడగానే బలీయమైన ఆశ ఉదయించింది. ఇక్కడే గనుక నాకొక గది అద్దెకు దొరకకపోతే ఈ విశ్వాంతరాళాలలో ఇక మరెక్కడా దొరకదని.

మేడదగ్గరగా వెళ్ళేనువీధివైపు. ఆ మేడకి అటుప్రక్కగాని, యిటుప్రక్కగాని, పైగాని క్రిందగాని, మధ్యగాని మనిషి సంచారం లేదు. కొంచెం ముందుకుపోయి వరండాలోకి అడుగు పెట్టేను. నిశ్శబ్దం ఒక్కటే నా కెదురైంది. 'ఏమిటి పాడుపెట్టినకొంపలా' అనుకుని 'ఏమండీ' అని కేక వేశాను. పాలరాతిగోడలు బాగా రెండు

గణాల మందాన్ని ఉన్నాయేమో, నా మాటలకు ప్రతిధ్వనిఇచ్చి వెక్కిరించేయి. నాకేకకి సమాధానం లేదు. మళ్లీ 'ఏవండోయ్' అన్నాను పెద్దగా. 'కూయ్' అని సమాధానం యిచ్చింది ప్రక్కనే ఒక చెట్టుమీదున్న కోకిల. ఆశబ్దంకూడా నన్ను విన వియ్యకుండా చేశాయి. చెట్టుమీదున్న మరికొన్ని పిట్టలు వాటివాటి పిచ్చిపిచ్చి కూతలు పెద్దగాకూస్తూ.

రెండు మూడు రామచిలుక లొచ్చి నా నెత్తిమీద వాలేయి. క్రాపింగంతా పాడు చేస్తూ. 'ఛీ! ఇదెక్కడి చనువూ...ఎవడిచ్చేడు వీటికి' అని వాటిని గులుపుకుంటుండగా, యింట్లోంచి ఒక వితంతువచ్చి "ఎవరు నాయినా"? అంది.

చూపు అంతబాగా కనపడదు కాబోలు. తనకళ్లపై పడుతున్న వెలుగుకి చేతులు అడ్డం పెట్టుకుంది. దాదాపు అరవై ఏళ్ళుంటాయి. బొట్టుమంగళసూత్రంతప్ప మిగతావన్నీ పునిస్త్రీ లక్షణాలే.

నేను 'ఎటెంషన్' పోజులో నిలబడి "ఏవండీ యిక్కడ అద్దెకిచ్చేగదేమైనా ఉందా?" అని అడిగేను.

"ఆ ఉన్నాయిబాబూ" అంటూ నేలవైపు నెంపాదిగా చూసింది.

'అమ్మయ్య' అని మనసులో అనుకుని శరీరాన్ని స్టాండ్ ఎట్ యీజ్ పొజిషన్



# ★ దెయ్యాల మేడ ★

తోకి తీసుకొచ్చి అక్కడున్న పాలరాతి స్తంభాన్ని ఆనుకుని "ఎటువైపండి" అని అడిగేను. "అదిగో మేడమీద మూడుగదులు ఖాళీగా ఉన్నాయి, మీరోగదిలో ఉండండి" అన్నది నీరసంగా. అద్దె డబ్బు లొస్తున్నాయే అన్న సంతోషం ఆమె ముఖంలో ఉన్నట్లు నా పెద్దకళ్ళకే కనపడలేదు.

"ఇప్పుడు చూడచ్చండీ" అడిగేను.

"ఆ చూడుబాబూ పైకెళ్ళిచూడు, నేను వంట చేసుకుంటున్నాను, యిప్పుడు రాలేను, అని నన్ను మేడమెట్ల దగ్గరకి తీసుకెళ్ళి "ఇలా వెళ్ళయ్యా" అని దారి చూపింది.

నేను చరచరా పైకెళ్ళేను. ఒకటే అంత పైనా మేడ చాలా ఎత్తు. గది తలుపులు తీసి చూద్దునుగదా కొరింత దగులు బయలేరెయి నా నోట్లోంచి. నారాయణ! ఆ గోడలూ, ఆగచ్చు ఏ జన్మనా ఉతుకున బడ్డటు లేవు ఒకరోజల్లా రిపేరు చేస్తేగాని నివాసయోగ్యంగా ఉండదు.

సరే మూడుగదులు అటు యిటు పదిసార్లు తిరిగి ఒకటి సెలక్టు చేసుకుని క్రింద కొచ్చేను ఇంటావిడతో చెప్పేను "ఆ తూర్పువైపు గదిలో ఉంటాలెండి" అని.

"నీ యిష్టం ఏదైనాసరే" అని అనుమతిచ్చింది.

"మరి అద్దెవిషయం చెప్పేరుగారు" అని అడిగేను.

"దానికి పెద్ద చెప్పేదేముంది మొన్న నేగా కాలేజి కుఱ్ఱాళ్ళుండి పోయారు. కరెంటుతో సహా పదిహేను రూపాయలివ్వండి" అన్నది.

"నాకు పెద్దకరెంటు ఖర్చేమీ లేదండి" అన్నాను.

"అందుకనే...రాత్రి గంటో రెండు గంటలో చదువుకుని తరువాత లైటు ఆర్పేసి పడుకోండి" అని చెప్పింది.

నేను బేరంచేసే ధోరణిలో కొన్ని వాక్యాలు వల్లించేనుగాని ప్రయోజనం లేక పోయింది. సరే ఇప్పుడు గదులెక్కడా ఖాళీలుగా లేవుగదా, ఎంతకాలమని తిరుగుతాం అనుకుని సరేలెండి రేపు ప్రొద్దునే వచ్చి చేరతాను" అని చెప్పి సగం భారం తగ్గిన వాడిలా తాపీగా నడుస్తూ శాలాడ్డికి వెళ్ళిపోయాను.

మర్నాడు ఉదయమే పెట్టె బెడ్డింగు రిక్షాలో వేసుకుని మేడదగ్గరకి వెళ్ళిపోయాను.

గదులు దులిపించండని యింటావిడ నడిగితే "నా దగ్గరిప్పుడు పైసా లేదు. అదేదోను వ్వే చేయించు" అని సమాధానం వచ్చింది.

దంపుగలో దండుగ ఒకరూపాయపెట్టి దుమ్ముదులిపి నీళ్ళు పెట్టి కడిగించి సాంబ్రాణి అగరొత్తులు పుష్కలంగా కాల్చి గదిలో చేరిపోయాను.

భోజనానికి మాత్రం హోటలుకి వెళుతూ ఆరోజలా అక్కడే ఉండిపోయాను. రాత్రయే సరికి బిక్కు బిక్కుమని నేను ఒంటరిగాణ్ణి అయిపోయాను. నిద్రపట్టేదాకా కాస్త భయం వేస్తునే ఉంది. ఆ చెట్లమీదున్న పక్షుల పాడు కూతలైతేనేమీ, లేక యీ మేడలోనే ఎన్నాళ్ళబట్టో అద్దెలేకుండా కాపురముంటున్న కొన్ని జీవాల మూలుగులైతేనేమీ నాకు కొంత భయం కలిగించేయి. పైగా యీ మేడ నానుకుని అటూయిటూ యిళ్ళు లేవు. నిద్ర పోయినతరువాత మళ్ళీలేచడమనేది దూరమయింది. రోజు యుగంగా లాక్కొస్తున్నాను.

ఇక ఆ మర్నాటినుండే ప్రళయం బయల్దేరింది.

ఉదయం కాఫీకని హైరోడ్డుమీదకి వెళుదునుకదా మహోపకారం అన్నట్లు, నామిత్రులు కొందరు హోటల్లో 'బృందావన్'లో తారసపడ్డారు. వాళ్ళంతా గుంటూరులోనే గవర్నమెంటు ఉద్యోగాలు చేస్తున్నారుట (ఎంత అదృష్టం!) కొన్నాళ్ళనుంచి. మాటల సందర్భంలో నారాకనుగూడా వాళ్ళకి తెలియపర్చేను.

"అయితే ఎక్కడుంటున్నావిప్పుడు" అని అడిగేరు నన్ను, అప్పుడప్పుడు కలుసుకుందామని కాబోలు.

"ఇలా బ్రాడీపేట చివర ఉన్న ఆ పెద్ద మేడలో ఒక గదిలో ఉంటున్నాలే" అన్నాను ఏవిధమైన సంతోషం చూపించకుండా.

వాళ్ళంతా గొల్లున నవ్వేరు.

ఆ సెట్లులో ఒకడు 'వేసిందిరా ఆ యింటావిడ మనవాడికి టోపీ' అన్నాడు, ప్రక్కనున్న మిత్రుల మొహాల్లోకి చూస్తూ.

"అదేమి అలా అన్నావు?" అని ఆత్రుతతో అడిగేను అసలే ఆ మేడ నిగురించి కొంత అనుమానం పట్టుకున్న వాడిలా.

"ఏదో జేరేవుగా, సరే, ఎన్నాళ్ళుంటావో చూస్తాము" అన్నాడు.

"ఏమిటయ్యా స్వామీ విషయమేమిటో తేల్చు, చంపక" అన్నాను కొంత విసుగుతో.

"అది దెయ్యాల మేడరా బాబూ దాంట్లో ఎందుకు చేరేవు? ఇంతలావు సిటీలో అదే నీకు దొరికింది" అని తేల్చేశాడు.

"నిజమే?" అని ప్రశ్న వేశాను సగం సగం తాగుతున్న కాఫీకప్పు తీసిబల్లమీద పెడుతూ.

"సరే, నీకు నమ్మకంలేకపోతే నువ్వే అనుభవించిచూడు" అన్నారంతా.

"బాగుంది. నేను మాత్రం దెయ్యాలతో పేచీ పెట్టుకుంటానేమిటి?__?

"మరింకేం, నెమ్మదిగా ఖాళీ చెయ్యి, ఎందుకైనా మంచిది" అని సలహా యిచ్చేరు కాఫీలు పూర్తిచేసుకునిలేచి బయటికివస్తూ.

"ఇదేం ఖర్మంరా బాబూ, పైగా ఆమెకి ఒక ఐదు రూపాయలు గూడా యిచ్చానే ఎడ్వాన్సు కావాలంటే అనవసరంగా ఎవరికి పెటినట్లు? ఆఁ అన్నీ ఉత్తిదే దెయ్యం లేదు గియ్యం లేదుకదూ_" అన్నాను పూర్తిగా కోతివాణ్ణి చేసేస్తున్నారనుకొంటూ, వాళ్ళన్నది ఇంకొంచెం ఖాయం చేసుకునేందుకు.

"బాగానే ఉంది పైగా యిదొకటా, నీతో హాస్యాలేవిటిరా, దిట్టంగా ఎం. ఎ. చదువుకున్న వాడివి" అన్నారు మిత్రులు. నిజం చెప్తున్నా వీడు నమ్మటం లేదే అన్న భావం పైకి వ్యక్తం చేస్తూ. వాళ్లు చెప్పిన విషయం రూఢిచేసుకునేందుకు నేను "అయినా దెయ్యాలంటే నాకసలు నమ్మకం లేదులే. ఉంటే ఉండనియ్యి, వాటిదోవన అవి ఉంటాయి" అని సెలవు తీసుకోబోతున్నాను. వాళ్ళు నన్ను పట్టి ఆపి "ఒరేయ్ మేము నీమంచికే చెప్పేది. దానికి దెయ్యాల కొంపని పేరు యీ ఊళ్ళో. అందుకే ఆ యింటాయన టపాకట్టేడు యిప్పటికి ఇరవై సంవత్సరాల క్రిందట. ఉన్నట్టుండి ఒక రోజు రాత్రి హార్టు ఫెయిలవటం వల్ల ఆ మేడ వదిలి దివికి వెళ్ళిపోవాల్సొచ్చింది. ఆయన చచ్చిన నక్షత్రం బాగులేదని ఆ మేడ మేడంతా ఒక ఏడాది పాడు పెట్టేరుట. ఆ సంవత్సరం గడిచిన తరువాత ఆ కాపరంలో ఆయన మైనస్ అవగా మిగిలిన ఆయన పెళ్లాం, నలుగురు పిల్లలూ తిరిగిప్రవేశించేరు మేడలో. తరువాత ఒక్క సంవత్సరం తిరక్కుండానే ఏ దెయ్యమో భూతమో పట్టి. పాపం! తఫీ తఫీ తఫీమని ముగ్గురుపిల్లలూ చచ్చి ఊరుకున్నారు. ఇక ఉన్న యిద్దరూ భయమేసి యిల్లు వదలి

కేశముల సౌందర్యాభివృద్ధికి
కాశ్మీర్-కుసుమ్
ఇష్టమైన నూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలామ్
సాంటలక్స్
దురద, గజ్జలు, కాట్లు, మొటిమలకు
కస్తూరి బత్తులు
ఫ్లవర్ డస్టు
పునుగు-అంబర్ బత్తి
శాండల్ ఫేస్ పౌడర్
నంజనగూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 34 ఆయుర్వేద ఔషధములు.
యునైటెడ్ కన్సర్న్స్ మద్రాసు-1
బ్రాంచి విజయవాడ.

పోతామని కూర్చుంటే "అఖర్లేదండి శాంతి చేయిస్తే సరిపోతుందని" సలహా యిచ్చేరుట పురోహితులు కొందరు. తదాపి ఒక వెయ్యి తగలేసి శాంతి పేరు క్రింద బెగ్గర్సు అందరికీ డిన్నరొకటి చేసిపారేశారు. కాని ఏం లాభం. మంత్రాలకు చింతకాయలు రాలలేదు. అదేదో మరీ మొండి దయ్యమల్లే ఉంది. ఆ యింటిని పట్టుకుని వదలేదు. అందుకని ఆ యింటికెవరూ అద్దెకు రావటం లేదు. తెలిసిన వారెవరూ ముందుపోరు. ఇప్పటికీ ఆ దెయ్యం తరచూ కనపడుతుంటుందిట. అబ్బాయీ నీయిష్టం. త్వరలో ఖాళీచేస్తె నయం" అని నన్ను కొయ్యబారిపోయే స్థితిలో నిలబెట్టేరు ఆ కాఫీహోటలు ముందున్న ఆ పెద వేపచెట్టు క్రింద.

వాళ్లు చెప్పిన దాంట్లో నాకు పూర్తిగా నమ్మకం చిక్కింది. సరే మార్చేస్తానులే. నాకు మాత్రం పెద్ద గుండె ధైర్యమేమున్నది గనక, అని వాళ్లదగ్గర సెలవు తీసుకొని కాస్త షాపింగు పూర్తి చేసుకుని పది గంటలయే సరికి భోజనం చేసుకుని దిగాలుగా దెయ్యాల మేడకి బయల్దేరేను.

దోవపొడుగునా నాకిదే దిగులుపట్టుకుంది. దాన్ని సమీపించేసరికి కొంత భయం పట్టుకుంది. ఎంతో ఖర్చుచేసి కట్టిన ఈ భవనానికి యిదేంరోగంరా భగవంతుడా అనుకున్నాను. నెమ్మది నెమ్మదిగా మెట్లెక్కుతూ పైకెళ్లిపోయి పక్క పరుచుకుని అలా మేను వాల్చేను.

నేనీ పూరు వచ్చేనని, పైగా దెయ్యాల మేడలో మకాం పెట్టేనని, విని దడదడా పరిగెత్తుకుంటూ వచ్చేడు నా దగ్గరికి ఇక్కడ ఒక హైస్కూల్లో మాస్టరుగా ఉంటున్న మామిత్రుడు మిస్టర్ గోపయ్య బి. ఎ. బి. యిడి.

వచ్చేరావటంతో; మాటలేదు మంతీ లేదు "అరె నీదుంపతెగా ఇక్కడికొచ్చి పడ్డావేరా" అనేశాడు.

'ఏం అలా అన్నావు' అన్నాను వీడేతరహా సమాచారం చెప్తాడో చూదామని.

"మనవాళ్ళు నీకంతా చెప్పేశారుటగా. ఇంకా నీకునమ్మకం లేకపోతే మాస్కూల్లో ఒక మేష్టర్ని తీసుకొచ్చి చెప్పిస్తా. ఆయనా నీలాగే దీనిలో చేరాడు ముందు. మొదటి రోజూ రెండోరోజూ కూడా ఏవిధమైన గందరగోళమూ లేదుట. ఆతరువాత రోజూ రాత్రి పదకొండూ ఆ ప్రాంతాల—సరిగా ఎలా చెప్తాము—పెద్దగా చప్పుడు చేసుకుంటూ ఒక భూతము - నువ్వు దాన్ని భూతమును లేక దెయ్యమును - వస్తుందిట. ఏదో ముసుగుదెయ్యమని కూడా చెప్పేడు. అది నిన్ను దర్శించుకున్నా నీవు దాన్ని దర్శించుకున్నా నీ గుండెలు రాం మనవలసిందే. అదే ఏ పిరికివాడో అయితే మనిషి మనిషిలాగే ఉంటాడు. హంసలేచిపోతుంది.

ఏదో నువ్వు మనవాడివని చెపుతున్నా; నువ్వు త్వరలో ఖాళీ చెయ్యి" అన్నాడు.

"సరేగాని నీవు యీరాత్రి యిక్కడే పడుకో, మనిద్దరం కలిసి చూదాం దీని. వ్యవహారం ఏమిటో?" అని అడిగేను.

"ఇది మరీబాగుంది: నేన్బతకటం నీకిష్టంలేదూ?" అని చెప్పి "వస్తా-నాకు పనుంది" అని తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు మిత్రుడు గోపయ్య.

ఇక నా అవస్థేమని చెప్పను. (ముందు ముందు మీకే తెలుస్తుంది) ఏం చెయ్యడానికీ తోచలేదు. పోనీ క్రిందకి వెళ్ళి యింటావిడతో "ఏవండీ ఏవో దయ్యాలంటున్నారు మావాళ్లంతా, యీ చుట్టు పక్కలెక్కడైనా దయ్యాలున్నా ఏమిటి" అని వ్యంగ్యంగా అంటే ఆవిడకి అర్థంకాకపోవచ్చు. ఒకవేళ అర్థమయినా "ఏమో నాకు తెలియదయ్యా" అనవచ్చు. పోనీ "మీ యింట్లో దయ్యాలున్నాయట ఎలా రాత్రిపడుకునే పద్ధతి" అంటే 'చాల్లే ఊరుకోవయ్యా' అని మీద కొచ్చి నానాశాపనార్థాలు పెట్టవచ్చు. పై పద్ధతి నాకేమీ నచ్చలేదు. రెండుమూడు రోజులు చూసి అలాటిదేమైనా ఉంటే మెల్లిగా ఏదో సాకుచెప్పి ఖాళీచేదామనుకున్నాను.

పైగా నిన్నరాత్రి బాగా నిద్రపట్టిందాయె. పోనీ యివాళ దయ్యం వచ్చిందే. అనుకో నన్నేమీ చీల్చెయ్యదుకదా. అలాంటిదేదైనా వుంటే యింటావిడ. ఆవిడ కొడుకు ఎలా ఉంటున్నారు అనుకున్నాను. కాకపోతే ఒక గంట ముందే వచ్చి నిద్రపోతే సరి.

ఈ ఆలోచనలు యింకా సుదూరంగా సాగనేలేదు యింతలో చీకటిపడింది. ఉన్న ధైర్యాన్ని కూడకట్టుకుని లేచి వెళ్ళి హోటల్లో భోంచేసి ఎనిమిదింటికల్లా దెయ్యాలమేడ పైఅంతస్తులోకొచ్చిపడ్డాను.

ఇంకా జనసమ్మర్దం బాగా ఉంది. ఇంకా దెయ్యమొచ్చే టైము కాలేదల్లేఉంది. పుస్తకాలు ముందేసుకుని కాసేపు చదువుకున్నాను. ఎలెక్ట్రిక్ లైట్ కాంతులు కళ్లల్లో పడి బాధపెడుతున్నాయి. ఇక చదువు సాగలేదు.

హోరున చలగాలి వీస్తోంది. కొద్దిగా చలిగా ఉంది కూడా. తలుపు బిగించేసి పడుకున్నాను. నిద్రపడితేనా-యీ వెధవ ఆలోచనలతో. బుర్ర వేడెక్కి నిద్ర దూరమౌతూంది. కొంతసేపయాక ఎలాగోలాగు కొద్ది కొద్ది కునికిపాట్లు వస్తున్నాయి. ఒళ్ళంతా దుప్పట్లో దాచేశాను.

-చిక్కని చీకటి. అపురుగూ యీపురుగూ అరుస్తున్నాయి. మధ్యమధ్యలో చెటమీద పిట్టలగోల. భయంగానే ఉంది మొత్తం మీద.

ఇంతలో టక్, టక్, టక్, అని శబ్దం వినవచ్చింది. దాంతోపాటు ముక్కులో నుంచి వదలిన ఆయాసపు శ్వాస ధ్వని జోడైంది. రెండు కళ్లూ గట్టిగా మూసుకున్నాను. ఆధ్వని ఎటునుంచి వస్తోందో సరిగా తెలియటం లేదు. వస్తోందేమో దెయ్యం అనుకున్నాను.

చప్పుడు నెమ్మది నెమ్మదిగా నన్ను సమీపిస్తోంది. నాకు భయం వేస్తోంది. అంత దాకా నెమ్మదిగా కొట్టుకుంటున్న గుండె వేగం హెచ్చింది. టక్ టక్ శబ్దం మరీ దగ్గరయేసరికి చంపడానికొస్తున్న పెద్దపులిని చూసినట్లయింది-నా పరిస్థితి. ఒక్కసారి కళ్లు తెరిచాను. నిశాయగా పైకి చూసేను. గాఢాంధకారం. తాటిచెట్టంత లావున్న దూలాలు కూడా నాకు కనపడలేదప్పుడు. గబుక్కున కళ్ళు మూసేశాను. టక్ టక్ శబ్దం ఆగిపోయింది. నాకు మరీ అయోమయంగా ఉంది. మెల్లిగా చప్పుడు కాకుండా నన్ను సమీపిస్తోందల్లేఉంది దెయ్యం, పీక స్తుందేమో అని భయపడ్డాను.

కిటికీ 'కిర్' అని చప్పుడైంది. గదిలోకి ప్రవేశిస్తోందిరా భగవంతుడా అని మా మిత్రులు చెప్పిన సత్యాన్ని ఒక్కసారి జ్ఞాపకంచేసుకోవటంతో గుండె అటూఇటూ తెగ తిరుగుతూ, 'యిలాంటిచోట నేనుండను బాబూ' అని నా ఒంట్లోంచి తప్పించుకుపోవాలని చూస్తోంది. దాన్ని స్తిమితపరిచే ప్రయత్నం విఫలమై ఒళ్ళంతా చమటపట్టింది. ఒక్కసారి మంచంమీంచి మేడక్రిందకు దూకగలిగితే ఎంత అదృష్టం అనుకున్నాను. ఎలాగో గుండెలు బిగబెట్టుకుని మెల్లిగా తలకాయ అటు త్రిప్పి కిటికీవైపు చూశాను. నల్లగా ఎవరో తొంగి చూస్తున్నట్లున్నది. గుండె ఝల్లుమంది. ప్రాణం పోయిందనుకున్నాను. వేరే ఏ ఉపాయం తోచలేదు. శవంలా పడిపోయాను చచ్చినవాళ్ల జోలికి దెయ్యాలు రావనే పిచ్చి ఊహలో పడి. తెగించి ఒక అరగంట అలాగే ఉండిపోయాను. నాకీలోగా ఏ విధమైన ప్రమాదమూ జరుగలేదు.

పరిసితి మళ్ళీ పాతబడిపోయింది. నాకు ధైర్యమొచ్చింది. అన్ని తలుపులూ తీసి పది నిముషాలు అటూ యిటూ తిరిగి దెయ్యం పోయిందిలెమ్మనుకుని హాయిగా నిద్ర

(54 వ పేజీ చూడండి)

కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతలనవసరం.
వెం (సాదా) రు. 3/-
(స్పెషల్) రు. 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజీప్యాకింగు ప్రత్యేకం
P. DEVEE & CO. (A.P.) Calcutta-40

# జీవన లీల

(21 వ పేజీ తరువాయి)

పొకుల డబ్బీలోంచి నాలుగు ఆకులు తీసి వేసుకుని, జర్దా డబ్బీలోని ఇంత జర్దా వేసుకున్నాడు. పైన వేసుకుని ఉన్న పట్టు ఉత్తరీయం తీసేసి, అంతకంటె విలువైన శాలువ తీసుకుని, కారులో కూర్చున్నాడు.

"రా శశి, త్వరగా వెళ్ళిపోవాలి మళ్ళీ నేను"

అతడీలోపుగానే కారు స్వంతం చేసుకున్నాడేమో అనిపించింది. అయితే అందులో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. కారు ఎక్కే అలవాటు నందలాల్‌కి ఉంది ...శశి ఎద్దుబండి ఎక్కటానికి అలవాటు పడినవాడు.

"నువ్వెళు, నాకీదగ్గరలో కొంచెం పనీ అదీ ఉన్నది" అన్నాడు శశి.

కలకత్తానగరం! కలకత్తానగరం కారెక్కి గాఁవాడియాకి వెళిపోయింది. నందలాల్ బిందుని వేరే యింట్లో పెట్టాడు. దాసదాసీలు. దర్వాన్‌లు, విలాసవస్తువులు—అన్ని యేర్పాట్లు చేశాడు. బిందు యిల్లు ఉన్న వీధి మాత్రమే మంచిది కాదు. నందలాల్ ఏమైనా పిచ్చివాడా?" పిచ్చివాడనీ, కాకపోనీ—అతణ్ని సులభంగా తన్నెయ్య వచ్చు. చిత్రహింసపెడితే ఎంత సేపని సహించగలడు! అయిదు నిమిషాలు—అయిదునిమిషాల్లో స్పృహతప్పి నంద్ కాళ్ల మీదపడి తీరుతాడు!

ఏమయినా నంద్ బిందూని ప్రేమిస్తున్నాడేమో!

(ఇంకా వుంది)

# దెయ్యాల మేడ

(35-వ పేజీ తరువాయి)

పోయాను.

మరునాడు నా పనులమీద పదిచోట్లకి వెళినా ఒక్క మిత్రుడుకూడా తారసపడలేదు యీ విషయం చెపుదామనుకుంటే.

క్రిందటి రాత్రేమీ ప్రమాదం జరగలేదు కదా, పైగా యిదమైనా భ్రమేమో, అని కూడా తటడంవల్ల ఆరోజూ అక్కడే ఉండేందుకు నిశ్చయించుకున్నాను (నాకు పగలు ధైర్యమెక్కువ.)

రాత్రయింది. పదిగంటలదాకా చదువుతున్నాను. చదవక తప్పదు, రేపు బి. ఎ. కొసుకి డ్రామా చెప్పాలి. తరువాత పడుకున్నాను. ఒకవేళ దెయ్యంవస్తే దాన్నేమీ అట దలుచుకోలేదు. మనం దాన్నేమీ చెయ్యకపోతే అదీ మన్నేమీ చెయ్యదు. అంతే చిట్కా. అలా మొండిగా ఉంటే సరి. దాని తిక్క కుదురుతుంది, అని నిద్రపట్టించుకునే ప్రయత్నంలో ఉన్నాను.

ఇంకా గాఢనిద్ర పట్టలేదు, మళ్లా వినిపిస్తోంది టక్ టక్ మని చప్పుడు. దాంతోపాటు కొంత ఆయాసపు నిశ్వాసపు ధ్వని. నిద్రంతా పాడైపోయింది. చిక్కచీకటి. మళ్లా తయారయిందిరాబాబూ అని దుప్పటీ గట్టిగా తన్నిపట్టి కళ్ళు మూసుకుని జాగ్రదవస్థలోనే ఉన్నాను. భయం విషయాని కొచ్చేసరికి నిన్నటంతా ఉంది దాదాపు. నిన్నపడ్డ అవస్థా పడ్డాను.

చప్పుడు ఆగిపోయింది. కిటికీ శబ్దం కాలేదు.

ఆ వచ్చింది వచ్చినట్లుగానే పోయుంటుంది, పోనిద్దూ, అని ముసుగు తియ్యలేదు. కాని కుతూహలం ఆగింది కాదు. ఒక్కసారి తొంగి చూశాను—వాకిలివంక. ఆ వాకిలికి చెక్క తలుపులు తెరవబడిఉన్నాయి. ఇనుప కటకటాల తలుపులుమాత్రం వేసి ఉన్నాయి. వాని వెనుక నిలువెత్తునా వంటి నిండా పెద్ద గొంగళీ ముసుగు వేసుకున్న మానవాకారం ఒకటి కనిపించింది. అయ్యో బాబోయ్! దెయ్యమే సందేహం లేదు. అరసెకండులో మళ్ళీ నాకళ్ళను కప్పేసుకున్నాను. వెధవ కాళ్ళు వణుకుతున్నాయి దమ్ములాడే లేక. లోలోపల "శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం ప్రభాదివ్యకాయం......" అంతా పూర్తి చేశాను.


భారీ ఎత్తున శ్వాసవస్తోంది వంట్లోనుంచి. అలాగే ఒక అరగంట మొండిపట్టుపట్టెను. తరువాత మెల్లిగా దుప్పటి తొలగించి చూద్దునుగదా ఎవరూ లేరు. అన్ని వాకిళ్లూ తెరచి చాలాసేపు అటూయిటూ తిరిగి రేపే యిల్లుఖాళీ చేసేందుకునిశ్చయించుకున్నాను.

నాకు ఎప్పుడూ కూడా ఒక పెద్ద 'డిటెక్టివ్' అయిపోదామనే ఆశలేదు. ఇష్టం గూడా లేదు. ఎవరీ ముసుగుదెయ్యం, ఎక్కడ నుంచి వస్తోంది, ఏమా కథ అనే ప్రశ్నలు జేబులో వేసుకుని డిటెక్షన్ చెయ్యవచ్చును గాని, అఁ యీ చిల్లర విషయానికి డిటెక్షన్ చేసేందుకు పూనుకోవట మెందుకులే అని మానేశాను నాలోని ఉత్తరుని పలపోపెన.

మరునాడు ఉదయమే ఒకరిక్షా పిలిపించి పెట్టె, పరుపూ దాంట్లో పెట్టేసి యింటావిడకు చెప్పేందుకు వెళ్ళేను. ఆమెతో చెప్పాను. "నేనివాళ ఖాళీచేస్తున్నానండి. మూడోలైనులోపదిరూపాయలకే మా స్నేహితుడు గది అద్దెకు తీసుకున్నాడు. వాడూ నేను కలిసి ఉంటాము తోడుగా. ఇక్కడ నాకొక్కడికీ ఏమీ తోచడం లేదు" అని అబద్ధమొకటి ఆడేశాను 'ప్రాణ విత్తమాన భంగమందు బొంకవచ్చు అదియే బొంకు కాదు' గుర్తుకొచ్చి.

"బాగానే ఉంది ఈ రెండు రోజులి వంబడానికేనా, సరే పొండి" అన్నది

"నా సౌకర్యం నాది; మీరుండమన్నన్నాళ్లుంటానా, పోతే మీకు ఐదురూపాయలు ముందే యిచ్చేను అవి ఉంచుకోండి" అని చెప్పి వచ్చి బ్రతికిన వాడిలా బయట



పడి, ఐనోలైనులో ఉన్న మా మిత్రుడింటికి వెళ్ళి దిగేను.

నన్ను చూసేమాడటంతో వాడు "ఇప్పుడెక్కడ నుంచి రావటం" అన్నాడు.

"భూతగృహం నించి" అన్నాను.

"ఆఁ తెలిసిందా, మేము మొన్న చెబితే విన్నావా; రా లోపలికి అని నన్ను వాళ్ళింట్లోకి ఆప్యాయంగా తీసికెళ్ళి మంచినీళ్లు కాఫీ యిచ్చేడు.

"దెయ్యాల మేడరా అంటే నమ్మేవు, ఏం బాగా పట్టిందా దయ్యం"

"ఆఁ...... శుభ్రంగా మనిషి దయ్యమే. నా కళ్ళారా చూసేను. ఇప్పుడు నమ్ముతున్నాను" అని చెప్పాను.

నా దుస్థితి గమనించి మా మిత్రుడు, నీకు మంచి గది దొరికేవరకూ మా యింట్లోనే ఉండు అన్నాడు.

సరే నన్నాను మొహమాట పడకుండా. ప్రస్తుతం వాలాడ్జి అదే.

ఆవేళ కాలేజీలో ఇంగ్లీషు లెక్చరర్ ఉద్యోగంలో చేరాల్సినరోజు. కాలేజీకి వెళ్లి సంతకం పెట్టి, అపూట వర్కు ఏమీ లేక వెళ్ళి రిటైరింగ్ రూములో కూర్చున్నాను ఒక డిటెక్టివ్ నవల తిరిగేస్తూ, పన్నెన్నాళ్ళకి లేవై నా దొరుకుతాయేమోనని.

ఇంతలోకి విచిత్రంగా ఆ యింటావిడ కొడుకు పదిహేనేళ్ళ వాడు నా దగ్గర కొచ్చేడు. మళ్ళీ ఏం కొంపమునిగింది. అనుకుంటూనే "ఏం యిలా వచ్చేవు" అన్నాను.

"మీ కోసమే వెతుక్కుంటూ వచ్చేను. కాలేజీలో మేష్టారని తెలుసుగా ఇక్కడికొచ్చి మీ పేరడిగితే యీ గదిలోనే ఉంటారని చెప్పారు" అన్నాడు.

అహాఁ అని ఊరుకున్నాను.

ఆ అబ్బాయి సంచీలోంచి రెండు పుస్తకాలు తీసి "ఇవిగోనండి మీ పుస్తకాలు మీరివి మా మేడమీది గదికిటికీలో మర్చిపోయారు ప్రొద్దున్నే మా అమ్మ వీటిని చూసిందిట తీసికెళ్ళి మీకిచ్చి రమ్మంది. ఇలా కాలేజీలో ఉంటారని చెప్పింది." అన్నాడు.

"మంచిది తాయినా చాలా సంతోషం, ప్రొద్దున్నే హడావిడిలో నే మర్చిపోయి వచ్చేను" అని కృతజ్ఞత తెలిపే ధోరణిలో మాట్లాడేను.

"అప్పుడే ఖాళీచేసి వచ్చేరేమండి" అనడిగేడాబ్బాయి.

ఏమోనయ్యా నాకు మీయింట్లో భయం వేస్తోంది. రాత్రిపూట దెయ్యాలొస్తున్నాయి అదిరి చస్తున్నాను మూడురోజుల బట్టి అని నిజం చెప్పేను, యీ కుఱ్ఱాడెళ్లి వాళ్లమ్మకి విషయం చెప్పాలన్న కోరికతో.

"దయ్యాలా?" అని ఒక్కసారి ఉలిక్కి పడ్డాడు బిడ్డ "ఛా! మా యింట్లో కేమీ రావండి" అన్నాడు పెద్ద తెలిసినట్టుగా.

"వాకళ్లారా చూశానంటుంటే నీవు నమ్మకపోతే ఎలా? ఆమేడమీద కెక్కి చూడు రాత్రి 11 గంటలకి" అన్నాను.

"ఎలా ఉంటాయండి, ఏం చేశాయి మిమ్మల్ని" అని బాధగా అడిగేడు, అయ్యో అనవసరంగా మేష్టార్ని కష్టపెట్టేమే అనుకునేటట్లు.

అంతా మనిషి వాలకంగానే ఉంది. నిన్న రాత్రి ఆ మేడమీద, నేనుంటున్న పెద్దగదికి కటకటాల గేటు లేదూ—అక్కడ నిలబడింది నేచూశాను" అని తార్కాణమొకటి చెప్తున్నాను.

ఆ అబ్బాయి ఎంతో కష్టపడ్డట్టుగాముఖం పెట్టి. ఏమిటి మేష్టారూ మీరు నిజంగా తెలియకనే అంటున్నారా లేకపోతే... మా అమ్మని అలా ఎక్కిరించచ్చా చెప్పండి. అని కోపంగా చూశాడు.

"మీ అమ్మ! మీ అమ్మేమిటి?" అని ప్రశ్నార్థకంగానూ, ఆశ్చర్యంగానూ నోరు తెరిచేను.

"మీరింత భయస్థులని మాకేం తెలుసు. దయ్యం లేదు, ఏమీ లేదు, మా అమ్మే" అన్నాడు ధైర్యంగా.

నే నేమీ మాటాడలేదు.

ఆ కుఱ్ఱాడే అందుకుని, "ఈ మధ్య మా మేడ మీద కొంత మంది కాలేజీ కుఱ్ఱాళ్ళు అద్దెకున్నారులెండి. రాత్రిళ్లు చదువూ లేదు పాడూ లేదు, కబుర్లు పేకాటలూ తప్ప. చివరికాలాగే లైటార్పకుండా తెల్లవార్లూ పడుకుసేవారు. వాళ్ళిచ్చే అద్దెలో సగం మాకు కరెంటు ఖర్చయేది. మీటరు అందరికీ ఒకటేనయిపోయె. అదేమంటే మీరే ఎక్కువ ఖర్చు చేశారని దబాయింపు. అందుకని మా అమ్మ రాత్రి పదకొండు గంటలకు ఒకసారి పైకొచ్చి చూస్తుంది, లైట్లు ఆర్పేశారో లేదో చూసేందుకు. బహుశ చలిగా ఉన్నందువల్ల మా నాన్న షలరగు, కప్పుకొని చెప్పులు వేసుకుని పైకొచ్చి చూసుంటుంది. అదే మీరింతగా భయపడిన విషయం" అని చెప్పేసరికి క్రుంగిపోయి తలవంచుకున్నాను. ★


# నారసింహ లేహ్యము




బంగారుతో చేరినది. మేహము, రక్తాత, విస్ఫత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు డబ్బీ రు. 3-4-0. పోస్టేజిరు. 1-1-0

పి. ఎ. ఐ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.



IS : 203

ISI

# ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూషన్

వారిచే తమకు సర్టిఫికేటు యివ్వబడినదని ఎస్ట్రిలా బ్యాటరీలు సంతోషముతో ప్రకటించుచున్నారు.

ISI చిహ్నం శ్రేష్టతకు గుర్తు. ఇది వున్నచో తయారైన వస్తువులు పరీక్షింపబడినవనియు, అవి ఇండియన్ స్టాండర్డ్ ఇన్‌స్టిట్యూషన్ పరిమాణముల అందుకొన్న వనియు తెలుపును. క్రొత్తగా వచ్చే ఎస్ట్రిలా బ్యాటరీలన్నింటికి ISI చిహ్నం వుండును.




ఎస్ట్రిలా బ్యాటరీస్ లిమిటెడ్,

బొంబాయి - 1.

E-24